

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 10, జూన్ 2025 పేజీలు - 8


# మహాలక్ష్మి పథకం ద్వారా లాభాల బాటలో ఆర్టీసీ

## మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజాప్రభుత్వం నిరంతరం కృషి : పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి









సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సూర్యాపేట బస్‌డిపో నందు ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని, పొన్నం ప్రభాకర్ రవాణాశాఖ మంత్రి అయినప్పటి నుండి ఆర్టీసీలో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభపరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడు కునేందుకు, ఆర్థికంగా నిలబెట్టెందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగు తుందన్నారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 బస్సులు మంజూరైనాయని వాటిలో ఈ రోజు 45 బస్సులు ప్రారం భించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రములో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లెందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటి వరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపా యలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. దాంతో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తిసామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వంలో మారుతున్న కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్లగొండ, ఖమ్మం, మిగతా 2లో

# దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్



*భువనగిరి జిల్లా బ్యూరో*

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివి ధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావుతో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరిం చాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 28, జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 3,జిల్లా పంచాయతీ శాఖ 2, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పశు వైద్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### ఈనెల 10 నుండి 17 వరకు

# అమ్మ మాట అంగన్‌వాడి బడిబాట

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ సంద ర్భంగా 3 సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు, గ్రామ ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఈనెల 10న “అమ్మ మాట అంగన్వాడి బాట” ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆమె జిల్లా సంక్షేమ అధికారిని, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. మిగతా 2లో




## సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని నల్గొండ టౌన్, నల్గొండ స్టాఫ్ రిపోర్టర్, మిర్యాలగూడ రూరల్, నకిరేకల్, కేతేపల్లి, శాలిగౌరారం, తిప్పర్తి, మాడ్గులపల్లి, వేములపల్లి, కొండమల్లేపల్లి, నార్కట్‌పల్లి, గట్టుప్పల, దేవరకొండ రూరల్, చందంపేట, డిండి రూరల్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట టౌన్, మద్దిరాల, హుజూర్‌నగర్, ఆత్మకూరు (ఎస్), కోదాడ రూరల్, అర్వపల్లి, తుంగతుర్తి రూరల్.

యాదాద్రిభువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట టౌన్, భువనగిరి స్టాఫ్ రిపోర్టర్, భువనగిరి రూరల్, ఆత్మకూర్ (ఎం), చౌటుప్పల్ రూరల్, ఆలేరు, రామన్నపేట విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# ఉరి వేసుకొని మహిళ మృతి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : చీరతో ఉరి వేసుకుని మహిళ మృతి చెందిన సంఘటన వెంకటాద్రిపాలెం రాజీవ్‌నగర్ జంకు తండాలో సోమవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల బూడిగపాక దివ్య గత నాలుగు సంవత్సరాల క్రితం యాదగిరిపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుడైనటువంటి బొంత వెంకటేష్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. వారికి ఒక పాప బాబు సంతానం అనంతరం వెంకటేష్ వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను నాన్న మాటల్లో తిడుతూ కట్నం తేలేదని తక్కువ కులస్తురాలు అని సూటి పోటీ మాటలతో ఇబ్బందులు పెడుతుండగా మనస్థాపానికి గురి అయిన దివ్య సోమవారం ఉదయం 8.30 నిమిషాలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి శోభ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

# ఉన్నం హనుమంతరావు మృతి టిడిపికి తీరని లోటు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం హనుమంతరావు సోమవారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, సింగరేణిలో చైర్మన్ నంబూరి సూర్యం, తొండ సతీష్‌తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గం లోని 244 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 76 లక్షల 33 వేల రూపాయల చెక్కులను సోమవారం ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సహాయ నిధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతులు భూభారతి చట్టం అమలులో భాగంగా వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అధికారులు ప్రజలకు సూచించారు. సోమవారం గోడకొండ్ల, నర్సర్ల పెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. నర్సర్లపెల్లి 37, గోడకొండ్ల 24 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా లాభాల బాటలో ఆర్టీసీ

*(మొదటిపేజీ తరువాయి)*

వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు చేయడం జరిగిందని, వాటిలో 45 బస్‌లు ప్రారంభం చేయడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికే హైద్రాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్‌లలో ఎలక్ట్రికల్ బస్‌లు నడుస్తున్నాయని త్వరలో నల్లగొండలో కూడా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్‌లు మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు వారి గమ్యస్థానాలకు, పుణ్యక్షేత్రాలకు ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకుగాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని, కొత్త ఉద్యోగం గాని ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజాప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించటం జరిగిందన్నారు. ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తుందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఎమ్మెల్యేలు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమీషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, సూర్యాపేట మార్కెట్ కమిటి చైర్మన్ వేణారెడ్డి,వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఉపేషఖాన్, వెంకన్న, జెబిఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్‌వాడి బడిబాట

*(మొదటిపేజీ తరువాయి)*

ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులతో పాటు, గ్రామ పెద్దలు అందర్నీ భాగస్వాములను చేయాలని చెప్పారు. అంగన్వాడీ ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవడం, అనవసరమైన సామాగ్రిని తొలగించడం, చెత్తా, చెదారం తీసేసి పిల్లలు సంతోషంగా అంగన్వాడీలో చేరేలా తల్లుల కమిటీలు, స్వయం సహాయక సంఘాలతో గ్రామంలో తిరగాలని, అంగన్‌వాడీ ద్వారా అందించే సేవల గురించి తెలియజేయాలన్నారు. రోజువారీ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ 10న అంగన్వాడీలను అలంకరించాలని తల్లిదండ్రులు పిల్లలతో సెల్ఫీ దిగడం, అంగన్వాడీ స్థాయిలో తల్లుల కమిటీలు, గ్రామైక్య సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, 11వ తేదీన ఇల్లిల్లు తిరిగి పూర్వ పాఠశాల విద్య పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు పాఠశాల పూర్వ విద్య గురించి, అంగన్వాడీ కార్యక్రమాల గురించి, కాలపట్టిక, అన్ని విషయాలను తెలియ చేయాలని, పిల్లల్ని అంగన్వాడీలో చేర్చుకోవాలని, పాఠశాల పూర్వ విద్య పూర్తిచేసిన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 16 వరకు అన్నీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ కిచెన్ గార్డెన్‌ల అభివృద్ధి, పౌష్టికాహార ప్రాముఖ్యత తెలియజేయాలని, అభ్యసన కేంద్రాలకు గుర్తింపు, అందుకు తగ్గ మెటీరియల్సు సంసిద్ధం చేసుకోవడం, పిల్లల సంరక్షణ వంటివి చేపట్టాలన్నారు. ఈ నెల 17న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించాలని, పాఠశాల పూర్వ విద్య ప్రాముఖ్యతను మరోసారి అందరికీ తెలియజేయాలని, ఇందుకు సంబంధించి అంగన్వాడీల ద్వారా అందించే పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు ప్రదర్శించాలని, తల్లిదండ్రులతో పాటు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు అందర్నీ పిలవాలని, గ్రామ పెద్దలను గ్రామంలోని ప్రజలను ఇందులో భాగస్వాములు చేయాలని, ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డు ఇవ్వాలని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు.

# లంబాడీలను మోసం చేసిన సిఎం రేవంత్ రెడ్డి

## - ధరావత్ రాజు నాయక్, జిల్లా అధ్యక్షులు, లంబాడి హక్కుల పోరాట సమితి

**భువనగిరి జిల్లా బ్యూరో**



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడీ సామాజిక వర్గాన్ని మంత్రి వర్గంలో స్థానము కల్పించకపోవడం లంబాడీలను అవమానించడమే. లంబాడీలను కాంగ్రెస్ పార్టీ చాలా చిన్న చూపు చూస్తుందని మండిపడ్డపడ్డారు. ఈరోజు గిరిజనులకు లంబాడి సామాజిక వర్గానికి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా సమైక్య ఆంధ్రలో తెలంగాణ ప్రజలకు ఏరకంగా అయితే ద్వితీయ శ్రేణి పౌరులుగా చూశారో ఈ రోజు కాంగ్రెసు పాలనలో రేవంత్ రెడ్డి లంబాడీ సామజిక వర్గాన్ని తృతీయా శ్రేణి పౌరులుగా చూస్తున్నారు. ముఖ్యంగా లంబాడీల ఓట్లు తోనే లంబాడీల భిక్షతో ముఖ్యమంత్రి సీటు ఎక్కి లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దారుణమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు మూడవత్ రాంబల్ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈరోజు లంబాడీలను ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లంబాడీలను తృతీయ శ్రేణిగా పౌరులుగా చూస్తా ఉన్నారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న లంబాడి సామాజిక వర్గాన్ని ఈరోజు మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడీలకు అవమానం చేసినట్లే కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లంబాడి సామాజిక వర్గానికి చెందినటువంటి ఎమ్మెల్యేలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేసి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి బయటికి రావాలని హెచ్చరిస్తా ఉన్నాం రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్నటువంటి లంబాడి సామాజికవర్గాన్ని మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం లంబాడి సామాజిక వర్గాన్ని అవమానం చేసినట్టే, డిప్యూటీ స్పీకర్ పదవీ చేతికి ఆరో వేళ్ళు లాంటిది గిరిజనులకు మంత్రి పదవి భిక్ష కాది అది హక్కు. ఈ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుని అందరూ సమానమనే సామజిక న్యాయం కాంగ్రెస్‌తో సాధ్యమని చెప్పి తెలంగాణలో అత్యదిక జనాభా ఉన్న లంబాడీలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీకి గిరిజన సమాజం లంబాడి సమాజం ప్రశ్నిస్తుంది, అందుకే కాంగ్రెస్ పార్టీ హటావో లంబాడీలను బచావో కాంగ్రెస్ పార్టీ హటావో బంజారా బచావో రేవంత్ రెడ్డి హటావ్ బంజారా జాతి బచావో నినాదంతో భవిష్యత్తు కాలంలో కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు, ఎమ్మెల్సీ ఇతర పార్టీ పదవులకు తమ పదవులకు రాజీనామా చేసి బయటికి రావాలని హెచ్చరించారు, రాజీనామా చేయకపోతే తాండాలలో తండా పొలిమేరలో కూడా దాటనివ్వమని హెచ్చరిస్తా ఉన్నాం. మిమ్మల్ని తాండ నుంచి గిరిజన సమాజం నుంచి బహిష్కరణ గురి చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తా ఉన్నాం. పార్టీ పదవులకు వెంటనే రాజీనామా చేయాలి. ఎమ్మెల్యేలకు కార్పొరేషన్ చైర్మన్‌లకు ఎమ్మెల్సీ పదవీకి ఎంపీ పదవులకు రాజీనామా చేసి గిరిజన సమాజంలోకి ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటున్నాం, మీరు రాజీనామా చేయకపోతే మిమ్మల్ని కచ్చితంగా ప్రజాక్షేత్రంలో బొంద పెడుతాం అని హెచ్చరిస్తున్నాం. గిరిజనులు ఈరోజు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలోకి తీసుకొస్తే తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అనేక ఇబ్బందులు కల్పిస్తూ అవమానాల గురిచేస్తూ ఎక్కడ చూసినా గిరిజనుల పైన దాడులు గిరిజన భూములు లాక్కోవడం గిరిజనుల పైన అత్యాచారం చేయడం గిరిజన రైతులను జైల్లో పెట్టడం గిరిజన ఉద్యోగులపై కక్ష సాధింపు చేయడం గిరిజన నిరుద్యోగులను జైల్లో పెట్టడం ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ కుట్రలను గిరిజన సమాజం ఇప్పటికైనా అర్థం చేసుకున్నది. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న రెండు సార్లు లంబాడీలకు మంత్రి పదవులు ఇచ్చి లంబాడీలకు పెద్ద పీట వేశారని చెప్పారు. ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీల ఆస్తులను కొల్లగొట్టి ప్రశ్నించే బంజారా బిడ్డలను, బంజారా రైతులను, బంజారా ఉద్యోగులను, బంజారా నిరుద్యోగ యువతకు జైల్లో పెడుతూ గిరిజన డిక్లరేషన్ ఇదే అని హుకుం జారీ చేసినట్లు ఉంది. దీనిపై కచ్చితంగా బంజారా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

# ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 8వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం స్థానిక మునుగోడు మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు రోగులకు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్వాయి వెంకటరెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఈద శరత్ బాబు,యడవల్లి సురేష్ కుమార్,అయితగోని విజయ్,వనం లింగయ్య, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, సురిగి లింగస్వామి, రవి, జిట్టగోని మల్లేష్, బోయపర్తి సురేష్ పందుల రాజేష్, పందుల సూరన్న, బోయపర్తి సైదులు, ఈదులకంటి శంకరయ్య పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామ పంచాయతీలలో తప్పకుండా ఉపాధి హామీ పనికి సంబంధించి 100 శాతం జాబ్ కార్డు అప్డేషన్ చేయాలని, రికార్డుల నిర్వహణ (మెయింటెనెన్స్) పై నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఆర్‌డిఓ నాగిరెడ్డి హెచ్చరించారు. సోమవారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి 15 విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం (పబ్లిక్ హియరింగ్)పై ప్రిసైడింగ్ అధికారిగా డిఆర్ డిఓ నాగిరెడ్డి వ్యవహరించారు. 10 గ్రామపంచాయతీల గ్రామసభల నివేదికలను సంబంధిత డీఆర్పీలు చదివి వినిపించారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయని, డిమాండ్ అలకేషన్ సరైన రీతిలోనే జరుగుతుందని, అడిగిన ప్రతికూలికి పని కల్పించడంలో ఉపాధి హామీ సిబ్బంది ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండా పనిచేస్తున్నారని డిఆర్‌డిఓ హర్షం వ్యక్తం చేశారు. అనాజిపురం, పొడిచేడు గ్రామపంచాయతీలో నాటిన ప్రతి మొక్క బ్రతికించడంలో అక్కడ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. పనకబండ, రావి బావి గ్రామాలలో రికార్డ్‌ల నిర్వహణ సరిగ్గా లేదని సంబంధిత పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఎలపై ఆగ్రహం వ్యక్తం చేసి చెరో వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. క్యాలిక్యులేషన్ మిస్టేక్ వల్ల కూలీలకు అదనంగా చెల్లించిన రూ.8510లను టెక్నికల్ అసిస్టెంట్ల నుండి రికవరీ కి ఆదేశించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యంను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఏడివిఓ మందడి ఉపేందర్ రెడ్డి, ఎంపీడీవో డి.బాలాజీ, విజిలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఎస్ఆర్‌పి పాండు రంగం, ఏపీవో కరుణాకర్, ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారాని కై భూ భారతి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రైతుల భూ సమస్యల పరిష్కారానికై భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జ్యోతి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. రైతులు భూ సమస్యలపై ఇచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఇటువంటి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా సిపిఐ 15వ మహాసభలు

## ఎరుపెక్కిన మాల్ వెంకటేశ్వర్ నగర్

## ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ ఒక్కటే

## ఎమ్మెల్సీ, సిపిఐ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం

## గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరణ




చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజల పక్షాన పోరాడిది సిపిఐ ఒకటే అని, రాబోయే స్థానిక ఎన్నికలకు కార్యకర్తలందరూ సన్నద్ధంగా ఉండాలని సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని బీజే గార్డెన్స్‌లో సిపిఐ 15వ మహసభలో పాల్గొన్నారు. చింతపల్లి మండలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చింతపల్లి మండలం సిపిఐ ప్రధాన కార్యదర్శిగా మూడవసారి పోలే వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికల సహకరించిన పెద్దలకు వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ, నెలికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావతి అంజయ్య నాయక్, వ్యవసాయం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, మునుగోడు మాజీ శాసనసభ్యులు ఉజ్జని యాదగిరిరావు, సిపిఐ జిల్లా సహాయం కార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి, తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చేల్లం పాండురంగారావు, సీనియర్ నాయకులు యుగంధర్ రావు, మండల కార్యదర్శి వెంకటయ్య, సహాయ కార్యదర్శి అంజల్ రావు, శేఖర్, పరశురాములు, సుదర్శన్ రెడ్డి, వీరయ్య, సైదులు, గోడకొండ్ల సిపిఐ కార్యకర్తలు, వివిధ గ్రామాలకు చెందిన వందలాదిమంది కార్యకర్తలు ఉన్నారు.

# శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయి

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ గోబీనాథ్, కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ కిరణ్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. రైతులకు రాపిడ్ మిని సాయిల్ టెస్ట్ కిట్ ద్వారా మట్టిని పరీక్షించి రైతులకు పోషక లభ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో




మండల వ్యవసాయ అధికారి డి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, శైలజ, మానస, వెంకట్‌రెడ్డి, రైతులు వెంకన్న, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

## రాజపేటలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



రాజపేట, మేజర్‌న్యూస్ : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం రాజపేట మండల కేంద్రంలో275 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,193 నుండి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. మహిళా అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు,కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బల్ల యాదేశ్, ఇంజ నరేష్, యూత్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్, బొంత సుధాకర్, కళ్లెం పాండు, తహసిల్దారు అనిత,ఎంపీడీవో నాగవేణి, అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పటిక లింగానికి పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహొూమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



# మోడీ గోది మీడియా అరాచక ప్రచారం దేశమేలుతుంది

## - ఎం.సాయిబాబు, సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దేశంలో నరేంద్ర మోడీ పదేండ్ల పాలనలో మోడీ గోది మీడియా అరాచక ప్రచారం దేశ మేలుతోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అభివృద్ధి కన్నా ప్రజాస్వామిక విధానాలు రాజ్యమేలుతున్నాయని అమెరికా తరహాలో అధ్యక్ష పాలన వైపు బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రయత్నం చేస్తుందని వీరు అన్నారు. భారతదేశానికి ఆత్మగా ఉన్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర బిజెపి చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలని ఆ బాధ్యత కమ్యూనిస్టుల మీద ఉందని వారు అన్నారు. 14 మంది ప్రధాన మంత్రులు 50 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే 15వ ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ 170 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని వారు ఎద్దేవ చేశారు. భారతదేశం ఆకలి సూచీలో 104 స్థానంలో ఉంటే దీన్ని ఏరకంగా అభివృద్ధి అనాలి అని వారు ప్రశ్నించారు. నరేంద్ర మోడీ రాకముందు 100 మంది శతకోటీశ్వరులు ఉంటే ప్రస్తుతం 200 మంది ధనికులు అభివృద్ధి అయ్యారని ధనికుల అభివృద్ధి గురించి జపం చేస్తున్న మోడీ పేదల అభివృద్ధిపై దృష్టి లేదని వారన్నారు. ప్రజల అభివృద్ధిని మరిచిన పాలకులు ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని బిజెపికి నరేంద్ర మోడీకి అదే గతి పడుతుందని వారు అన్నారు. ఒకవైపు ప్రపంచం అంతా శాస్త్రీయంగా అభివృద్ధి అవుతుంటే మన దేశం మాత్రం మూఢా చారాలకు పెద్దపీట వేస్తూ బిజెపి పాలన చేస్తుందని వారన్నారు. అదేవిధంగా దేశంలో భద్రతా లోపం వల్ల మహాగన్ దాడి 21 మంది నాయకులైన ప్రజల ప్రాణాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధాన బాధ్యత వహించాలి కానీ చూసి చూడనట్టుగా ఉగ్రదాడిని చూసిన మోడీ నిరంకుశ పాలనకు నిదర్శనంగా కనిపిస్తుందని, అదేవిధంగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మహిళలపై దాడి బిజెపి పాలిత రాష్ట్రాలలో రోజురోజుకు మహిళల పట్ల గృహహింస దాడులు పెరిగిపోతున్నాయని వారన్నారు. మోడీ పాలన వ్యతిరేకంగా దేశభక్తులంతా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణ పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి చేయడం జరిగింది. అనంతరం ప్రారంభ సభ అధ్యక్షులుగా పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు, యాదగిరిగుట్ట నాయకులు ఎస్.కె లతీఫ్, కాల్నే స్వామి, జోగు శ్రీనివాస్, ఎస్.కె.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా చంద్రయ్య



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిన్న కాపర్తి గ్రామ సిపిఎం సీనియర్ సభ్యులు ఈరమళ్ళ చంద్రయ్య అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలోని చంద్రయ్య ఇంటికి వారు సోమవారం వెళ్లి ఆయన మృతదేహం పై ఎర్ర జెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు చంద్రయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పట్టుదలగా పనిచేశారని కొనియాడారు. చంద్రయ్య మరణం సిపిఎం గ్రామ శాఖకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, కోనేటి రాములు, గ్రామ శాఖ నాయకులు రూపని ఇద్దయ్య, వీరమళ్ళ వెంకటేశ్వర్లు, లోడే విష్ణుమూర్తి, శిరసు హన్మయ్య,పేర్వారం రాములు, ఆవుల మల్లయ్య, నందిపాటి సైదులు, గుర్జ రాఘవులు, గణేష్, నర్సింహ, ప్రజా నాట్య మండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిలో అభివృద్ధి పనులకు హామీ ఇచ్చిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

భువనగిరి జిల్లా బ్యూరో



భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామములోని శ్రీ కంతమహేశ్వర స్వామి వారి దర్శనార్థం వీరవెల్లి గ్రామ గౌడ కులస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆహ్వానాన్ని మన్నించి పశ్చిమట్ల శివరాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రావడం జరిగింది. వారిని గ్రామస్తులు సాధరంగా ఆహ్వానించి శ్రీ కంతమహేశ్వర స్వామి దర్శనం చేయించడం జరిగినది. తదనంతరం గ్రామ గౌడ కులస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోరిక మేరకు గుడి ముందు దాదాపు 200 ఫీట్ల సిమెంట్ రోడ్డు, అక్కడే గుడికి సంబందించిన స్థలంలో రూములు అవసరముందని అడగ్గా వెంటనే స్పందించి మా కోరిక మేరకు వాటిని పూర్తి చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగినది. వారికి మా గ్రామం తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము ఈ కార్యక్రమములో చందుపట్ల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, బండసోమారం మాజీ సర్పంచ్ నానం కృష్ణ, వీరవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు శ్రీశైలం మండల కార్యదర్శి సోకం రాజశేఖర్, ఉపాధ్యక్షులు సర్దార్ శ్రీను, రేగు ముత్తయ్య, గౌడ సంఘం అధ్యక్షులు సురువు కృష్ణ గౌడ్, పెద్ద గౌడ్ దంతురి జగదీష్, చిన్న గౌడ్ స్వామిగౌడ్, తీగల వెంకటేష్ గౌడ్, తీగల సోమయ్య గౌడ్, మల్లెల తిరుపతి గౌడ్, తీగల సోమరాజ్ గౌడ్, నల్లమాస్ శేఖర్ గౌడ్, నల్లమాస్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలను చేపట్టాలి

## - వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి

## - కొంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న పలువురు ఇందిరమ్మ ఇండ్లకు మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడు లేని ప్రతి నిరుపేదకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గూడు లేని నిరుపేదలకు కొంపల్లి గ్రామానికి 23 మంది లబ్ధిదారులకు మంజూరు అయ్యాయన్నారు. ఇటీవల మునుగోడు 23 మంది లబ్ధిదారులకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్వయంగా గ్రామానికి వచ్చి ఇందిరమ్మ ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారన్నారు. నిర్ణిత గడువులోగా ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవాలని లబ్దిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి, హౌసింగ్ ఏఈ అనిల్, బోయపర్తి ప్రసాద్, సంకు శంకర్,సుర మహేష్, జీడిమడ్ల దశరథ అన్నాలపు అలివేలు గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బస్సుల సౌకర్యం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల నుండి ఉరుమడ్ల గ్రామం మీదుగా మునుగోడు వరకు, ఉరుమడ్ల నుండి ఉదయం ఆరు గంటలకు హైదరాబాద్‌కు వెళ్ళేవిధంగా, దేవరకొండ నుండి ఉరుమడ్ల మీదుగా యాదగిరిగుట్ట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లకు సోమవారం ఊరుమడ్ల గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, పట్ల జనార్ధన్, పాకాల దినేష్, రూపని యాదయ్య, మర్రి రమేష్, మర్రి శ్రీకాంత్, ఉయ్యాల నరేష్, ఎలిమినేటి హరినాథ్, జనపాల జానయ్య, బోయ సోము పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం

భువనగిరి జిల్లా బ్యూరో



ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనం గా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానంద కరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## – ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

భువనగిరి జిల్లా బ్యూరో

వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే ఉంది, కానీ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి మరి ఇప్పుడు వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు, అలాగే 2023 అక్టోబరు నెల నుండి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు. దానితో పాటు రాగి జావ తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్ల ఖర్చు చాలా అవుతుంది ఎలాంటి పారితోషికం లేకుండా తయారు చేయడం ఇబ్బంది కనుక రాగి జావకు ప్రతీ విద్యార్థికి రూ.2/- చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ పెండింగ్ బిల్లులు వేతనాలు కోడి గుడ్ల బిల్లులు అన్నీ పాఠశాలలు ప్రారంభానికి ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు అనసూర్య, పారిజాత, స్వేత, పూర్ణమా, రమ, లక్ష్మమ్మ, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.






# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తొట్ల ప్రభాకర్ గౌడ్ ఎన్నిక



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్‌ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆది వారం జిల్లా కేంద్రంలో జరిగిన నాలుగవ మహాసభలలో కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్ గౌడ్‌ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ నా ఎన్ని కలకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూరమాంబ సహిత కంతమహేశ్వర స్వామి బోనాలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో శ్రీ సూరమాంబ సహిత కంతమహేశ్వర స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద గౌడు కుక్కుడపు శ్రీనివాస్, గూడపు వెంకటరమణ పెద్ద బోనం నిర్వహించినట్లు పలువురు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన గౌడ కులస్తులు స్వామివారికి ప్రత్యేక బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జముల వెంకటేష్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ ప్రత్యేక పూజల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, ముద్దం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ యువత ప్రజలు హాజరయ్యారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చందిన పొందూరి సతీష్ ఆకస్మికగా మృతి చెందడంతో ఆ కుటుంబం ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని మృతుడి కుమారుడు పొందూరు సాయికిరణ్ ఇంజనీరింగ్ చదువు కోసం మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తారం పాండురంగారావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలు దాతలు ఇచ్చిన సహకారంతో 60 వేల రూపాయల నగదును సోమవారం విద్యార్థి సాయికిరణ్‌కు అందజేశారు. ఇచ్చిన నగదులో ముత్తవరపు సుజాత, 35000, ముత్తవరపు సుబ్బారావు 5000, పొందూరి రాము 10000,పొందూరి నరేష్ 10,000 మొత్తం 60 వేల రూపాయలు ఇచ్చి తాతృత్వాన్ని చాటుకున్నట్టు పాండురంగరావు తెలిపారు. గతంలోనూ పలువురికి చదువు కోసం దాతల సహకారంతో ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు.



రానున్న వర్షాకాలం దృష్ట్యా

# కోదాడ మున్సిపాలిటీలో ముందస్తు చర్యలు చేపట్టాలి

## 250 కోట్లతో కోదాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కోదాడ మున్సి పాలిటీ పరిధిలో గత సంవత్సరం వర్షాకాలంలో వరదల వల్ల కోదాడ పట్టణంలో జరిగిన నష్టాన్ని మళ్లీ జరగనీయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి మున్సిపాలిటీ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఎంత వరదలు వచ్చినా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు 250 కోట్లతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కోదాడ మున్సిపాలిటీ జరుగుతున్న అభివృద్ధి పనుల పై, రానున్న వర్షాకాలంలో చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమీక్ష నిర్వహించారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి అని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. పట్టణ పరిశుభ్రతకు చేపట్టినవంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు, గ్లౌజులు, దుస్తులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించాలన్నారు. డ్రైనేజీలలో వీధులలో చెత్తాచెదా రాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జులై 7న జరిగే

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : వర్తక సంఘం భవన్‌లో కోదాడ నియోజకవర్గ స్థాయి ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చల కూర వెంకటేశ్వర్లు మాదిరిగా పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల రోజులపాటు నూతన గ్రామ కమిటీలను, సంస్థాగతంగా బలోపేతం చేస్తూ, ఎమ్మార్పీఎస్ గద్దెలను ఏర్పాటు చేసుకొని జులై 7న జరిగే 31వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున మన జాతితో పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి ఘనంగా గ్రామ, గ్రామాన జరపాలని పిలుపునిచ్చారు. ఎంఎఫ్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ, కోదాడ డివిజన్ అధ్యక్షులు నందిగామ ఆనంద్, గంధం బుచ్చారావులతోపాటు నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



### శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సమక్షంలో సామూహిక

# ఉచిత అక్షరాభ్యాసములు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ షిరిడి సాయిబాబా చారిటబుల్ ట్రస్ట్, శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం పాతగుట్ట రోడ్డు యాదగిరిగుట్ట, బాల త్రిపుర సుందరి ఆధ్వర్యంలో సామూహిక ఉచిత అక్షరాభ్యాసములు ఆహ్వానము, భక్తులకు మనవి తేదీ 12-6-2025 గురువారము రోజున మూలా నక్షత్ర పుస్తక రూపినియగు శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి శుభ సందర్భంగా చిన్న పిల్లలచే అక్షరాభ్యాసములు ఉచితంగా నిర్వహించబడుచున్నది. నూతనముగా బడికి పంపించే పిల్లలందరికీ మంచి జ్ఞాన సిద్ధిని, మంచి చదువును అందించాలని ఆశయంతో సాయినాధుని దివ్య సన్నిధిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడుచున్నది. దీనికి ఎటువంటి రుసుము లేదు కావున ఈ అవకాశమును సద్వినియోగమును చేసుకొని ఈ అక్షరాభ్యాసంలో తల్లిదండ్రులు, పిల్లలందరినీ తీసుకొని వచ్చి ఈ అక్షరాభ్యాసములో పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి జ్ఞాన సరస్వతి ఆశీస్సులు పొందవలసిందిగా మనవి అన్ని వివరములకు ఆలయ అర్చకులను సంప్రదించగలరు. పూజా సమయము ఉదయం 9 గంటలకు రాగలరు. ముఖ్య గమనిక అక్షరాభ్యాసములు చేయించు వారు ముందుగా మీ యొక్క గోత్రనామాలు తెలియ చేయగలరు. టెంపుల్ నెంబర్ 9247899 737 ఈ నెంబరును సంప్రదించగలరు.

# భూ భారతితో సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరణ

### తహశీల్దార్ పి.శ్రీనివాస్








గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టం 2025లో భూ సమస్యలన్ని పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ పి. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని చామలేడు, కాచారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం-2025 తీసుకొచ్చిందని చెప్పారు. చట్టంలోని పలు అంశాలను రైతులకు వివరించారు. సదస్సులో 142 దరఖాస్తులు వచ్చాయి. డిఎస్ పెండింగ్ -01,సర్వే నంబరు మిస్సింగ్ కేసులు-69, ఎక్స్టెంట్ కరక్చన్ -21, పేరు మార్పిడి - 04,డిలేషన్ ప్రోహిబిటేడ్ -5, భూమి మార్పిడి -01, వారసత్వ (ఫౌతి) -06, ఇతరాలు 35 వచ్చాయి. ప్రధానంగా సదస్సుకు వార సత్వ, హద్దు పంచాయతీలు, భూములు ఎక్కువ, తక్కువ రికార్డుల్లో నమోదు కావడంతో వివాదాలు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎండీ ఫరీరుద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నజీర్, హకీం, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఎల్ఎఫ్ఎం హెచ్ఎం రామతారక అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని ముత్యాలగుడి వద్ద ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యా బలోపేతానికి తోడ్పాటును అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళావతి,షర్మిల, స్వర్ణలత, అంగన్‌వాడి టీచర్ ఆకుల రజని,రేణుక పాల్గొన్నారు.

# దివ్యాంగులకు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల ఉచిత పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో సోమవారం స్వర్గీయ మందా రామయ్య,భిక్షమమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు సైదులు రావు గౌతమ్, సత్యనారాయణ,రంజిత్ రావు ల సహకారంతో గ్రామంలోని దివ్యాంగులకు, మరియు నిరుపేదలకు ఒక నెలకు సరిపడా పదివేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. దివ్యాంగులలో దైవాన్ని చూడాలని, మానవత్వాన్ని చాటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ దివ్యాంగులకు నిరుపేదలకు నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారి యడవెల్లి సోమశంకర్,మందా జయంత్ రామ్, యడవెల్లి దుర్గమ్మ, యడవెల్లి మణితేజ్,. కొండా సతీష్, యడవెల్లి రమేష్, దేవిక,సోమమ్మ,ముడావత్ రమేష్,కంచనపల్లి రవీంద్ర,మేగావత్ శంకర్,విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పాముకుంటలో బడిబాట - గ్రామసభ

### - భరోసా ఇస్తున్నాం-నమ్మకం ఉంచండి

### - ఎంఈఓ రమేష్

రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పాముకుంట గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యా అర్హతలు కలిగి విద్యార్థులు దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీస్తూ, విలువ కలిగిన విద్య అందిస్తున్నారని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని, క్రమశిక్షణ గలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇస్తున్నాం కావున ప్రభుత్వ పాఠశాల ల పై నమ్మకం ఉంచాలని. ఈ రోజు మండలంలో అనేక పాఠశాలలతో పాటు పాముకుంట గ్రామంలో బడిబాట గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలంటే విద్యార్థుల నమోదును తప్పనిసరిగా పెంచాలని,ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అనేక ఉచిత వసతులు కల్పిస్తూ, మౌలిక వసతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చంద్రారెడ్డి, కార్యదర్శి ఆంజనేయులు, ఉన్నత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యానంద్, ధనలక్ష్మి, గ్రామ పెద్దలు ఎడ్ల నరేష్ రెడ్డి,రంగా నరేష్ గౌడ్,నవీన్ చంద్రారెడ్డి,రాజు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు సామాజికంగా చైతన్యవంతం కావాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః బీసీలు సామాజికంగా చైతన్యవంతం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం 1వ వార్డు అధ్యక్షుడిగా షేక్ హనీఫ్‌ను నియమిస్తూ ఆయన నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి బీసీలకు అందవలసిన పథకాలను గ్రామ,వార్డుల వారీగా బీసీలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా వార్డు కమిటీలు నిర్మాణాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీల వాటా సాధించేందుకు బీసీ నాయకత్వం పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళా అధ్యక్షురాలు గూడెపు దీపా, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి న రసింహాచారి, కడియాల అశోక్,బండి నాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మచారి, శెట్టి శ్రీనివాస్,రావినూతల ఇందిరమ్మ, వట్టికూటి శ్రీనివాస్,గంజి శివ, ఉప్పతల లక్ష్మణ్, కర్నే కృష్ణ, కీతా సుధాకర్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, జక్కుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని కల్లూరు క్లస్టర్ రైతు వేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ వరి పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సిహెచ్ పద్మావతి వానకాలంలో దిగుబడుల కోసం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. రైతులు చీడలపీడల సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటించి ఖర్చు తగ్గించుకోవాలని ఆమె రైతులకు సూచించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త డి.నరేష్ పచ్చిరొట్టెల ప్రాధాన్యత గురించి, కలుపు నివారణ కోసం పాటించవలసిన ఆధునిక వ్యవసాయ పద్ధతులు, చౌడు భూముల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ వెంకటేష్ ఎరువుల సమగ్ర యజమాన్యం గురించి, భూసార పరీక్ష ప్రాధాన్యత గురించి, నానో యూరియా, డీఏపి వాడవలసిన పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఏవో షేక్ జావిద్ మాట్లాడుతూ రైతులు బయట విడిగా దొరికే విత్తనాలను కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ, రిజిస్ట్రర్ కంపెనీల సీడ్‌ను కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వరి పరిశోధన సంస్థ, కెవికె శాస్త్రవేత్తలు, ఏఈవో సంధ్య, ఇఫ్కో మార్కెటింగ్ అధికారి శరత్, రైతులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలి

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన







మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురం లోని మురికి కాల్వ ను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాం పురం ముత్తిరెడ్డి కుంట మురికి కాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బ్రిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు, మురికి నీటితో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన సిల్ట్ బ్రిడ్జిలపైనే వేసి క్లీనింగ్ చేయలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని ఇప్పుడు వర్షాలు పడితే నీరు పారకుండా బ్రిడ్జిలో జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నామమాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో ఉన్న సిల్టును పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రవి నాయక్ టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమం ధ్యేయంగా ప్రజలకు మంచి పాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో ముందుకు కొనసాగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ అదేవిధంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన అద్భుతంగా కొనసాగుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అతికొద్ది కాలంలోనే అద్భుతమైన పాలన కొనసాగిస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని అన్నారు ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాల వారు లేనిపోని విమర్శలు చేస్తున్నారని అన్నారు ప్రధానంగా బీసీ బిడ్డను అయిన తాను ఎమ్మెల్యేగా ప్రభుత్వ విప్పుగా చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అనేకమంది అనేక రకాల విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా ఉండకూడదా అంటూ ఆవేదన చెందారు ఎవరు ఎన్ని రకాల విమర్శలు చేసినా తాము ఆలేరు ప్రజల కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తూ ముందుకు కొనసాగుతామని అన్నారు అదేవిధంగా నియోజకవర్గంలోని మండలాలలో ఆయన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు ఆయా కార్యక్రమాలలో స్థానిక నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముజావర్లకు ఖబరస్తాన్‌కు దారి కావాలి

## గోడకొండ్ల ముజావర్లు రెవెన్యూ సదస్సులో అధికారులకు వినతిపత్రం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని భూభారతి చట్టం అమలులో భాగంగా గోడకొండ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన ముజావర్లు 107 /108 సర్వేనెంబర్‌లో ఉన్న ఖబరుస్తాన్‌కు సంబంధించిన భూమి తమకు అప్పజెప్పాలని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ 107/ 108 సర్వేలోకి వెళ్లడానికి సమీపంలోని కొంతమంది రైతులు భూమి దున్ని సేద్యం చేస్తున్నారు. గతంలో మాకు హెచ్ఎండబ్ల్యూఎస్ ఎదురుగా ఉన్న దారి, ధర్మశాల నుంచి మరియొక దారి ఉండేదని, ఎవరైనా చనిపోతే ముజావర్లు తీసుకెళ్లడానికి బాటలేదని, దయచేసి రెవెన్యూ అధికారులు తమకు బాట దారి చూపాలని ముజావర్లు డిప్యూటీ తాసిల్దార్ ఎండి.హర్షద్‌కు వినతిపత్రం రెవెన్యూ సదస్సులో అందజేశారు. రెవెన్యూ అధికారులు, గ్రామానికి చెందిన ముజావర్లు మహమ్మద్ యూసుఫ్, రషీద్, ఖదీర్, మజీద్, నయీమ్, జాబర్, మున్వర్, అక్బర్, ఖలీల్, బాబర్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలి

## ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# 'డెన్మార్క్'లో "తెలంగాణ సంఘం" అధ్యక్షుడిగా గిలకత్తుల ఉపేందర్ గౌడ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన గిలకత్తుల ఉపేందర్ గౌడ్ డెన్మార్క్ దేశంలోని తెలంగాణ సంఘంకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కాగా శనివారం నాడు పదవి బాధ్య తలను స్వీకరించినట్లు వారు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గిలకత్తుల చిన్న జీడయ్య (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు), తల్లి పద్మ (గృహిణి)ల కుమారుడు ఉపేందర్ బిసిఏ తెలంగాణలో పూర్తిచేసిన అనంతరం పై చదువుల నిమిత్తం డెన్మార్క్‌కు వెళ్లి మాస్టర్స్ పూర్తి చేసి అక్కడే స్థిరపడ్డారు. మాతృభూమిపై ఉన్న అభిమానంతో అక్కడ తెలంగాణ ప్రొఫెషనల్స్ అందరినీ ఏకం చేసి ఒక సంఘం స్థాపించారు. ప్రస్తుతం ఆ సంఘానికి ఉపేందర్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా అధ్యక్షుడు గిలకత్తుల ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ఎంతో దూరం నుంచి డెన్మార్క్ దేశానికి వచ్చిన మనమంతా ఏకం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐక్యంగా ఉన్నట్లయితే ఎంత పెద్ద పనినైనా సాధించుకోగలుగుతామని, అనైక్యతతో ఉంటే అబాసపాలవుతామని వివరించారు.అందుకోసం మనం ఐక్యంగా ఉండాలని కొత్తగా ఎన్నికైన టిఏడి (తెలంగాణ అసోసియేట్ ఆఫ్ డెన్మార్క్) ఎగ్జిక్యూటివ్ బోర్డ్ శనివారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిందని తెలియజేయడానికి తాను ఎంతగానో సంతోషిస్తున్నానని, ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ నిర్వహించిన కార్యకలాపాలకు నాయకత్వం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రతి సభ్యుడికి తనకు తోచినంత సహాయ సహకారాలు అందించదానికి తాను, తమ బోర్డు సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కేసుని సురేందర్,విజయ్ మోహన్ గోపి సెక్రెటరీ ట్రెజరర్, ఈశ్వర్ ఇమ్మడి టెక్నికల్ మేనేజర్, పవన్ కుమార్ బోర్డు సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

